క్లుప్తంగా

ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం



అయిజ: మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఎంపీ మల్లు రవి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నందు, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు ముక్కెరన్న మాట్లాడారు. ఆర్డీఎస్ కాల్వకు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నుంచి లింక్ కెనాల్ ఏర్పాటు చేసేందుకు ఎంపీ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యేసు, కృష్ణ, శ్రీనివాస్, జగదీశ్, గణేష్, రాజేష్, విజయ్, నర్సింహ, శేఖర్, వినోద్, ప్రకాష్, భాస్కర్, డేవిడ్, ప్రేమ్, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని.. గ్రామీణ పేదలు సద్వినియోగం చేసుకోవాలని కామాక్షి ఆస్పత్రి యాజమాన్యం శనివారం ఓ ప్రకటనలో కోరారు. జనరల్, మహిళలు, చిన్నపిల్లలు, నరాల వ్యాధులకు సంబంధించిన వైద్యులు వస్తారని.. అవసరమైన వారికి ఉచితంగా ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఎల్వోసీలు అందజేత



అలంపూర్: మానవపాడు మండలం కొర్విపాడుకు చెందిన పెద్ద రామోజీరావుకు రూ.3 లక్షలు, అదే మండలం మద్దూరుకు చెందిన చెన్నప్పకు రూ.4 లక్షల ఎల్వోసీని శనివారం ఎమ్మెల్యే విజేయుడు కర్నూలులోని తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్, మాజీ ఎంపీపీ అశోక్‌రెడ్డి, నాయకులు కిషోర్, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



అయిజ: విత్తన విక్రయ దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ విస్తరణ అధికారి జనార్దన్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలోని విత్తన విక్రయ దుకాణ యజమానులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయించరాదని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, రసీదుపై విత్తనాల వివరాలు, ధర తదితర పూర్తి వివరాలు రాసి ఉండాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఉండవెల్లి: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం మండలంలోని కలుగొట్ల స్టేజీ సమీపంలో పట్టుకున్నట్లు ఎస్‌ఐ మహేశ్‌కుమార్ తెలిపారు. బ్లూకోర్ట్ సిబ్బంది వాహన తనిఖీలు చేపడుతుండగా ఆటోలో కర్నూలుకు తరలిస్తుండగా పట్టుకున్నారని.. డ్రైవర్ కుర్వ అశోక్ కుమార్‌పై కేసునమోదు చేసి ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

మండలానికి చేరిన నోట్ బుక్స్



ధరూరు: వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి రాత పుస్తకాలు ఈ ఏడాది ముందస్తుగానే మండల కేంద్రానికి చేరాయి. మండలంలోని 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉన్న 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందజేసేందుకు రాత పుస్తకాలు శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చేరినట్లు ఎంఈఓ రవీంద్రబాబు, జీహెచ్‌ఎం ప్రతాప్ రెడ్డి తెలిపారు. వాటిని ప్రత్యేక గదుల్లో భద్రపర్చామని.. పాఠశాలలకే నేరుగా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే పాఠ్య పుస్తకాలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. ఏదేమైనా విద్యార్థులకు ముందస్తుగా పాఠ్య, రాత పుస్తకాలు అందించేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

● అదనపు కలెక్టర్ నర్సింగరావు



ధరూరు కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

ధరూరు: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ నర్సింగరావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సీరియల్ నంబర్ ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు సంచులు తీసుకెళ్లడం.. నింపడం మంచిది కాదని, మహిళా సమాఖ్య ద్వారానే కొనుగోలు చేయాలని, ఇతరులకు స్థానం ఇవ్వొద్దని తెలిపారు. ముఖ్యంగా రైతులు దళారుల బారినపడి మోసపోవద్దని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు నిరక్షరాస్యులు కావడంతో ట్రక్‌షీట్, రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన రసీదులు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత మిల్లుకు వెంటనే తరలించాలని, రైతుల నుంచి ఎలాంటి అధిక ఛార్జీలు వసూలు చేయరాదని సూచించారు. ధాన్యం తరలిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు ట్రక్ షీట్, రసీదులు రైతులకు ఇవ్వకపోవడంపై వ్యవసాయశాఖ అధికారులపై మండిపడ్డారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మహిళా సంఘాల సభ్యులే కేంద్రాల నిర్వహణ చూడాలని ఆదేశించారు. మరో రెండు, మూడు రోజుల్లో వస్తానని.. అప్పటి వరకు కొన్న ధాన్యం వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున రైతులకు నీడకోసం పెద్ద టెంటు, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో హమాలీల సంఖ్య పెంచాలన్నారు.

● ఉపాధి పనుల పరిశీలన..

మండలంలోని జాంపల్లి శివారులో ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల షెడ్లను అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు రైతులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ మంజుల, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

‘మల్లమ్మకుంటతోనే ఆర్డీఎస్ రైతులకు మేలు’



కలెక్టరేట్ ఏఓ నరేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

శాంతినగర్: మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మిస్తేనే ఆర్డీఎస్ రైతులకు మేలు జరుగుతుందని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ రద్దు సిఫారసును వ్యతిరేకిస్తూ శనివారం కలెక్టరేట్‌లో ఏఓ నరేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేల మంది రైతులకు న్యాయం జరిగే మల్లమ్మకుంట రిజర్వాయర్‌ను ఎంపీ రద్దు చేయాలని కోరడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజా చర్చ లేకుండా సంబంధిత అధికారుల ఆమోదం పొందకుండా రద్దు చేయడం మంచి పద్ధతి కాదని తెలిపారు. భూములు కోల్పోయే రైతులకు పరిహారం అందించడంలోగాని, వారికి వేరే చోట భూములు ఇప్పించడం వంటి న్యాయమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మల్లమ్మకుంట రద్దు సిఫారస్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునే పనులు ఎన్నటికీ ఎవరూ చేయరాదని డిమాండ్‌చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ నాయకులు బల్గెర శివారెడ్డి, దేవదాస్, గోపాలకృష్ణ, సంజీవరెడ్డి, రాజశేఖరశర్మ, శశి, మురళి, జగదీష్, నర్సింహ, రామాంజి ఉన్నారు.

ఆస్పత్రిలో వైద్యసేవలు ప్రారంభించండి..

అలంపూర్: అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి శనివారం కలెక్టరేట్ ఏఓ నరేంద్రకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆంధ్ర–తెలంగాణ సరిహద్దులో ఉన్న ఈ ప్రాంత ప్రజలు వైద్యసేవలకు తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయ, ప్రజాసంఘాల పోరాట ఫలితంగా ఆస్పత్రి నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. 2003, అక్టోబర్‌లోనే ఆస్పత్రిని ప్రారంభించినా.. వైద్యులు, సిబ్బందిని నియమించలేదన్నారు. సత్వరం వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

జోరుగా ఉపాధిహామీ పనులు

మల్దకల్: మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. జాబ్‌కార్డులున్న కూలీలందరికి అవగాహన కల్పించి పనులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి సిబ్బంది పనులు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించి కూలీలకు సూచనలు చేస్తున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో కూలీలు ఉదయం, సాయంత్రం పనులు చేయాలని సూచించారు. కూలీలకు సకాలంలో కూలి అందుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఉండవెల్లి: మండలంలోని బొంకూరుకు చెందిన కుర్వ మధు (34) మృతిచెందాడు. భార్యాపిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో గ్రామా నికి చెందిన టీచర్ సత్యం, వలీ, ఖాజావలీ, కోటేశ్వర్ రెడ్డి, వేణు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



అయిజ: మండలంలోని ఉత్తనూరులో శనివా రంత్రి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను బీఆర్‌ఎస్ నాయకుడు సంకాపురం రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసికోల్లాసం లభిస్తుందని, క్రీడాకారులు నిరంతరం సాధన చేసి రాణించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భూ రికార్డుల్లో పేర్లు నమోదు చేయాలని వినతి

గట్టు: తాము భూములు సాగుచేస్తున్నా రికార్డుల్లో పేర్లు లేవని మండలంలోని మాచర్లకు చెందిన రైతులు నర్సన్న, లక్ష్మీదేవి శనివారం కలెక్టర్ బీఎం సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. భూ భారతి చట్టం –2025 అవగాహన సదస్సు శనివారం మండల కేంద్రంలో నిర్వహించగా వారు హాజరై మాట్లాడారు. తమకు మాచర్ల శివారులో 7 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని.. ధరణిలో తమ పేర్లు గల్లంతైనట్లు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ విషయమై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయినట్లు తెలిపారు. కొత్తగా వచ్చిన భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకుంటే విచారించి న్యాయం చేస్తారని కలెక్టర్ బదులిచ్చారు. మరికొందరు రైతులు భూ సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

కొత్తకోట/ మదనాపురం: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ రవీంద్రనాయక్ అన్నారు. శనివారం ఆయన కొత్తకోట, మదనాపురంలోని పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసి.. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరాతీశారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం ఆస్పత్రి వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులు, గర్భిణుల కోసం ఏర్పాటు చేసిన వెయిటింగ్ గది, అక్కడ ఉన్న పేషెంట్ వార్డులు, వ్యాక్సిన్లను పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా ఆరాతీశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పరిమళ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఝాన్సీ, పీహెచ్‌సీల వైద్యాధికారులు ఆసియాబేగం, భవాని పాల్గొన్నారు.



స్థలం కేటాయించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

ఎర్రవల్లి: మండల కేంద్రంలో శ్మశానవాటిక ఏర్పాటుకు స్థలం కేటాయించాలని స్థానిక ముస్లింలు శనివారం తహసీల్దార్ నరేశ్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో ముస్లింలు మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించేందుకు 6 కి.మీ. దూరంలోని అనంతపురం లేదా 16 కి.మీ. దూరంలోని జిల్లాకేంద్రంలోని ముస్లిం శ్మశానవాటికకు వెళ్లాల్సి వస్తోందన్నారు. స్థలం కేటాయించాలంటూ గతంలో పలుమార్లు మండల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవించామని.. రెండు ఎకరాల స్థలం కేటాయించాలని వినతిలో కోరారు. ఇందుకు తహసీల్దార్ స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి



ఆత్మకూర్ నుంచి తరలివెళ్తున్న నాయకులు

ఆత్మకూర్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు మహమూద్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ఆత్మకూర్ నుంచి తరలివెళ్లారు. రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు, కార్మికులు ఉన్నారు.

అమరచింత: నారాయణపేట జిల్లా మరికల్‌లో శనివారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల్లో పాల్గొనేందుకు అమరచింత మండలం నుంచి సీపీఎం అనుబంధ సంఘాల నాయకులు శనివారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, శంకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, సహాయ కార్యదర్శి ఆర్‌ఎన్ రమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, కోశాధికారి వెంకటేష్, సత్యం, బుచ్చన్న, విజయ్, అరుణ్, మోహన్, రవి, రాఘవేంద్ర, చంటి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ప్రయాణం



మల్దకల్: సరుకు రవాణా వాహనాల్లో కూలీలను తరలిస్తూ వారి ప్రాణాలతో చలగాటమాడుతున్నారు వాహనదారులు. గట్టు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండలానికి రోజు కూలీలను తరలిస్తున్నారు. ఒక్కో వాహనంలో సుమారు 40 మందికి పైగా కూలీలను తరలిస్తున్నారని.. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని మండలవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రైవేటు వాహనదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాలల హక్కులు కాపాడుదాం



తప్పెట్లమొర్సులో ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న డీసీపీఓ నర్సింహ

గట్టు: బాలల హక్కులు కాపాడుదామని, బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని డీసీపీఓ నర్సింహ కోరారు. శనివారం తప్పెట్లమొర్సు, గొర్లఖాన్‌దొడ్డిలో ఉపాధి కూలీలకు మహిళ, శిశు సంక్షేమశాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీఓ మాట్లాడుతూ.. పిల్లలకు విద్య, ఆరోగ్యం అందిస్తే మంచి సమాజం నిర్మాణం అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలతో సున్నితంగా మాట్లాడాలని, పిల్లలు 80 శాతం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నా, బాలలతో పనులు చేయిస్తున్నా, భిక్షాటన చేస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు లేని పిల్లలు కనిపించినా హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలున్నాయని.. ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మీదేవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

‘వేసవి చదువుల పంట’ను వినియోగించుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఎంవీ ఫౌండేషన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు

శాంతినగర్: వేసవి చదువుల పంట పేరుతో ప్రారంభిస్తున్న కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంవీ ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ హన్మిరెడ్డి కోరారు. శనివారం వడ్డేపల్లి మండలం జూలెకల్‌లో జిల్లా విద్యాశాఖ, ఎంవీ ఫౌండేషన్ సంయుక్తంగా స్వచ్ఛంద కార్యకర్త చిట్టి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మిరెడ్డి మాట్లాడుతూ.. చదువులో వెనుకబడిన 6, 7, 8 తరగతుల విద్యార్థులకు రెమీడియల్ ద్వారా రోజు ఉదయం 8 నుంచి 10 వరకు తరగతులు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళావతి, సీఆర్పీఎఫ్ సభ్యులు శివ, రాజు, బుచ్చన్న, అంగన్‌వాడీ టీచర్ సంగీత, వీఓఏ కృష్ణారావు, అనిల్, మదర్స్ కమిటీ సభ్యురాలు జయంతి పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతుల ప్రారంభం..



రాజోళి మండలం తుమ్మిళ్లలో మాట్లాడుతున్న గ్రామపెద్దలు

రాజోళి: మండలంలోని తుమ్మిళ్లలో శనివారం వేసవి చదువుల పంట కార్యక్రమం ప్రారంభమైంది. విద్యాశాఖ, ఎంవీ ఫౌండేషన్ సంయుక్తంగా 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఉద యం 8 నుంచి 10 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. స్వచ్ఛంద సంస్థ కార్యకర్త సంధ్యపోగు నాగేశ్వరి విద్యార్థులకు రెమీడియల్ క్లాసులు బోధించనున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...స్వచ్ఛంద కార్యకర్త ప్రత్యేక తరగతులు బోధించేందుకు ముందుకురావడం శుభపరిణామమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్ నాయుడు, ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ హన్మిరెడ్డి, మునుస్వామి, ఎర్రన్న,జయమ్మ, రాఘవేంద్ర, చంద్రకాంత్,మధు తదితరులు పాల్గొన్నారు.

రేపు తాగునీటి సరఫరా నిలిపివేత

మానవపాడు: జిల్లాలోని రేవులపల్లి, ధరూర్ మండలంలో ఉన్న నీటిశుద్ధి కేంద్రాలను 28వ తేదీన శుభ్రపరుస్తున్నందున నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ ఏఈ రాఘవేంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరిగి 29వ తేదీ సాయంత్రం నీటి సరఫరా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

మోటార్లు బిగిస్తే కేసులు..

మిషన్ భగీరథ కొళాయిలకు అక్రమంగా మోటార్లు బిగిస్తే కేసులు నమోదు చేస్తామని మిషన్ భగీరథ ఏఈ రాఘవేంద్ర, ఎస్‌ఐ చంద్రకాంత్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని బీసీకాలనీలో ఏర్పాటు చేసిన మోటార్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాగునీరు అందరికీ అందలంటే కొళాయిలకు బిగించిన మోటార్లను తొలగించాలని సూచించారు. వారి వెంట పోలీసులు, నీటి సరఫరా సిబ్బంది ఉన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు: మండలంలోని రేవులపల్లిలో ఉన్న మిషన్ భగీరథ హెడ్‌వర్క్స్ నీటిశుద్ధి కార్మాగారం శుభ్రపరుస్తుండటంతో సోమవారం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవిచంద్రకుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని కోరారు.

శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ మొగిలయ్య

అయిజ: శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ మొగిలయ్య తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి మున్సిపాలిటీలోని ఎస్సీకాలనీలో సీఐ టాటాబాబు, అయిజ, రాజోళి, శాంతినగర్ ఎస్‌ఐలతో పాటు 50 మంది సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 49 బైక్‌లు, మూడు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపిస్తే వాహనాలు తిరిగి అప్పగిస్తామని డీఎస్పీ వివరించారు. సమాజానికి కీడు కలిగించే వ్యక్తులు ఎవరైనా ఉంటే గుర్తించేందుకు తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు కాలనీలో, చుట్టుపక్కల తిరుగాడుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని, కారులో ఉన్నప్పుడు సీటు బెల్టు ధరించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి నేరాలు తగ్గించే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

‘మతం ముసుగులో దాడులు సరికాదు’



కొత్తకోటలో..



కంభాళాపురంలోలో అమరులకు నివాళులర్పిస్తున గ్రామస్తులు

అమరచింత: కశ్మీర్‌లో పర్యాటకులపై దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను ఉరి తీసి ఉగ్రవాదాన్ని అంతమొందించాలని ముస్లిం యూత్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన పర్యాటకులకు సంఘీభావంగా నల్లబ్యాడ్జీలు ధరించి, కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రదాడులతో దేశ సమైక్యతను దెబ్బతీయలేరని స్పష్టంచేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అది ప్రపంచ మానవళికి నష్టం కలుగుతుందని, అందరూ కలిసి వ్యతిరేకించాలని కోరారు. మతం ముసుగులో భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశంలో ఇలాంటి దాడులకు పాల్పడితే పౌరులు చూస్తూ ఊరుకోరన్నారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, తౌఫిక్, పాషా, అశ్వక్, ఖాసీం, ఇమ్రాన్, సమీర్, కరీం పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన అమరులకు పట్టణ కేంద్రంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోమొబైల్, షోరూం షాపుల యజమానులు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, దూపం నాగరాజు, అధ్యక్షుడు రఫిక్‌ఖాన్, మేఘారెడ్డి, మన్యం, చందు, మోహన్‌గౌడ్, యాదగిరి తదితరులు ఉన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

వనపర్తి రూరల్: జమ్ముకశ్మీర్ పహల్గామ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకులకు సంఘీభావంగా శనివారం రాత్రి శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురంలో గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.